# గద్వాలలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కపని చేసింది లేదు..

## కర్ణాటక ఎమ్మెల్సీ శివమొగ్గ డిఎస్ అరుణ్

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** గద్వాల అసెంబ్లీలో విధాన్‌సభ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా 8 రోజుల కార్యక్రమం ముగింపు రోజు, కర్ణాటక నుంచి విచ్చేసిన శివమొగ్గ ఈ సందర్భంగా డిఎస్ అరుణ్ మాట్లాడుతూ గద్వాల అసెంబ్లీ విధాన్‌సభ ప్రవాస్ యోజన కార్యక్రమం గురించి వివరిస్తూ ముఖ్య ఉద్దేశం అన్నారు. గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలో 303 బూత్ కేంద్రాలు, 105 శక్తి కేంద్రాలు, పట్టణంలోని వార్డులు తిరగడం జరిగింది. ఎక్కడ చూసిన డికె అరుణ అభివృద్ధి పనులు తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక పని చేసింది లేదు. రాబోయే ఎన్నికలలో 2023తో డికె అరుణ గెలుపు ఖాయం అన్నారు. రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని బిజెపి బూత్ కమిటి సభ్యులు బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకువెళ్లారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని డబుల్ బెడ్‌రూంలు, 57 ఏళ్లనిండిన అర్హులైన పింఛన్లు, ఎక్కడ చూసినా దారుణంగా రోడ్లు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, ఎంఎస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, పార్లమెంట్ కన్వీనర్ సంజీవ్ భరద్వాజ్, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు కబీర్దాస్ నర్సింలు, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి నాగేంద్రయాదవ్, మండల అధ్యక్షులు బలిగెర శివారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ చిత్తారి కిరణ్, అసెంబ్లీ కో కన్వీనర్ శ్యామ్, అరుణ్ ఉన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్..

## నారాయణపేటజిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రాబోయే ఎన్నికలు, గణేష్ పండగ సందర్భంగా రాపిడ్ యాక్షన్ (ఆర్ఎఎఫ్) పోలీసులతో సుమారు 100 మందితో ప్రజలకు భద్రత భరోసా కల్పించడానికి రూట్ మార్చ్‌ను పోలీస్ స్టేషన్ నుండి జిల్లా ఎస్పీ ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ నుండి ఆజాద్ నగర్ చౌరస్తా మీదుగా షరిఫా మసీద్, యాదవ్‌నగర్, జమమస్జీద్, నల్లజానమ్మ టెంపుల్, నారాయణపేట ఎక్స్‌రోడ్ చౌరస్తా, పడమటి ఆంజనేయస్వామి దేవాలయం ముందునుండి పోలీస్‌స్టేషన్‌వరకు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కమ్యూనిటీ సెన్సిటివ్ జిల్లాకావున రాబోయే ఎన్నికలు, పండగల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత భరోసా కల్పించడానికి వీధులలో రూట్‌మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ కె.సత్యనారాయణ, ఆర్ఎఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాహుల్, సిఐలు రామ్‌లాల్, రాబిన్‌బాబు, సూరజ్, ఎస్సై పర్వతాలు, ఆర్ఎఎఫ్ ఫోర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

# అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదించుతాం..

## భాజపా జెండా ఎగురవేస్తాం:ఎమ్మెల్యే దొడ్డన్నగౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 27 ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదించి బిజెపి బావుట ఎగురవేస్తామని కర్ణాటక రాష్ట్రం కుష్టిగి ఎమ్మెల్యే దొడ్డన్నగౌడ దీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా పాలమూరు నియోజకవర్గంలో వారం రోజులు పర్యటించిన ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి, జాతీయ కౌన్సిల్ సభ్యులు పి.చంద్రశేఖర్‌తో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రుల అరాచకాల నుంచి విముక్తి కోరుకుంటున్నారన్నారు. వారం రోజులపాటు హన్వాడ, మహబూబ్‌నగర్ రూరల్ మండలం, మహబూబ్‌నగర్ పట్టణకేంద్రంలోని పార్టీనాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశాలు ఏర్పాటుచేసి వారి నుంచి వచ్చిన అభిప్రాయాలను అధిష్టానానికి తెలియపరుస్తానని చెప్పారు. పార్టీ అధిష్టానానికి తెలియపరుస్తానని చెప్పా రు. పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టి కృషితో పనిచేసి గెలిపించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజారెడ్డి, పడాకుల బాలరాజు, జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మచారి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన రెడ్డి, క్రిస్టియనాయక్, అసెంబ్లీ కన్వీనర్ అచ్చిగట్ల అంజయ్య మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేణి అమ్మ, మాజీకౌన్సిలర్ లక్ష్మిదేవి, పట్టణఅధ్యక్షులు నారాయణ యాదవ్, మహబూబ్‌నగర్ రూరల్ మండల అధ్యక్షుడు రాజుగౌడ్, ఓబిసి మోర్చా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ యాదవ్, జామ్ శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొడ్డన్న

# సీఎం కెసిఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం

**వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మిని అంగన్‌వాడిలను అప్‌గ్రేడ్ చేస్తూ సీఎం కెసిఆర్ ప్రకటించిన నేపథ్యంలో వనపర్తి జిల్లా మిని అంగన్‌వాడి టీచర్లు ఆదివారం జిల్లా కేంద్రంలోని వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం కెసిఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోపిక మాట్లాడుతూ మిని అంగన్‌వాడిలుగా ఎదుర్కొంటున్న విషయాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి విన్నవించగా వారు సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే మీ సమస్యలను కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారని చెప్పిన ప్రకారం రెండు రోజుల్లోనే మా మిని అంగన్‌వాడిలను అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. అంగన్‌వాడిలను అప్‌గ్రేడ్ చేయడం పట్ల సీఎం కెసిఆర్, రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మంత్రి, నిరంజన్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్ గట్టుయాదవ్, బారాసా అధికార ప్రతినిధి, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు విప్పటూరి విక్రమ్, మిని అంగన్‌వాడిల ఉపాధ్యక్షులు పుష్పలత, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు సరోజ, కవిత, కళ్యాణి, నీతూ, సుమిత్ర, ప్రియ, జయ, తేజస్విని పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న అంగన్‌వాడి టీచర్లు

# కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నట్లు స్వయంగా చెప్పిన సీతాదయాకర్‌రెడ్డి

## దేవరకద్ర, మక్తల్ ఎక్కడనుండి పోటీ చేసేది మరికొద్దిరోజుల్లో చెప్తా

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నా! మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి ఆదివారం సీతమ్మ స్వగ్రామం పర్కపురంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తను కాంగ్రెస్ పార్టీలో చేరుతానంటూ మీ అందరి సహకారం అందించాలని ఆమె కోరారు. దివం గత నేత దయకర్‌రెడ్డి అభిమానుల కోరిక మేరకే తను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నా నంటూ కార్యకర్తలకు తెలిపారు. వారం రోజుల్లో ఢిల్లీలో సోనియాగాంధి, లేదా రాహు ల్‌గాంధి సమక్షంలో చేరుతున్నట్లు ప్రకటించారు. మొత్తం మీద ఏ పార్టీలో చేరతారని గతనెల రోజుల నుంచి దేవరకద్ర, మక్తల్ నియోజకవర్గం పార్టీ శ్రేణులు వారి అభిమానులు, కార్యకర్తలు ఒకింత ఆందోళన చెందుతూ వచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొంతమేర టిఆర్ఎస్ వైపు వెళతారని ప్రచారం జరిగినా కెసిఆర్ 119 నియోజకవర్గాలలో ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని ప్రకటించగా వెంటనే ఎమ్మెల్యేలను ప్రకటించడంతో అటువైపు వెళ్లడం లేదని ఇంకా కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించలేదు కనుక అటుగా వారు వెళ్తున్నారని స్పష్టంగా అర్థమవుతుంది.



మాట్లాడుతున్న సీతాదయాకర్‌రెడ్డి

# అక్క మహాదేవి గుహల వద్ద పర్యాటక అభివృద్ధి..



బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## మహబూబ్‌నగర్‌లో మొట్టమొదటి బసవ భవన్

- వృద్ధ కళాకారులకు అండగా ఉంటాం..
- ఐడి కార్డులు, పింఛన్లు అందజేస్తాం..

## బసవేశ్వరుడి కాంస్య విగ్రహ ఆవిష్కరణ సభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 27 ప్రభాతవార్త :** కర్ణాటక, మహారాష్ట్ర భక్తులతో పాటు లింగాయత్‌లకు ఎంతో పవిత్రమైన అక్క మహాదేవి దేవాలయం గుహల వద్ద పర్యాటకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. త్వరలో అక్కడికి పర్యటన చేపట్టినట్లు ఆయన వివరించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బోయపల్లి రోడ్డులో తువ్వగుట్ట వద్ద ఉన్న బసవేశ్వర భవన్‌లో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్క మహాదేవి పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటక శాఖ నిధులతో కృష్ణానదిని ఆనుకుని దట్టమైన శాఖ నిధులతో కృష్ణానదిని ఆనుకుని దట్టమైన నల్లమల అటవి ప్రాంతంలో శ్రీశైలం సమీపంలో ఉన్న అక్క మహాదేవి గుహల వద్ద మెట్లు, జెట్టి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల కోసం బోట్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని వివరించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కృష్ణానది, నల్లమల అటవి ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పర్యాటకులను ఆకట్టుకుంటామన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాతే రాష్ట్రంలో అధికారికంగా బసవేశ్వరుని జయంతి నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి బసవ భవన్ 3 వేల గజాల్లో బ్రహ్మాండంగా నిర్మించామని తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై బసవేశ్వరుని విగ్రహం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ కోకాపేటలో రూ. 200 కోట్ల విలువైన భూమి నిధులు ఇచ్చి బసవ భవన్ నిర్మించామని, ఆత్మగౌరవభవనాలకు తెలంగాణ కేరాఫ్‌అడ్రస్‌గా నిలుస్తున్నదన్నారు. వీరశైవ లింగాయత్‌లను ఓబిసిలో చేర్చేందుకు బిఆర్ఎస్, ఎంపి బిబి పాటిల్ ఆధ్వర్యంలో తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

### గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు...

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎనుగొండ జెజెఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గౌడ ఉద్యోగులు, గౌడ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో బిసి కమిషన్ సభ్యుడు పాటిల్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, మాజీ కార్పోరేషన్ ఛైర్మన్ బాద్మి శివకుమార్, జెపిఎన్‌సి ఛైర్మన్ కెఎస్ రవికుమార్, కౌన్సిలర్లు జాజిమొగ్గ నర్సింహులు, మోతిలాల్, పోకల శివుడు, కొండా వీరన్న, శంకర్, లింగం, రాజసింహుడు, వజ్రలింగం, సిద్ధిరామప్ప, విగ్రహ దాత పోకల నాగభూషణం, డా. ఎగూర్ ఆనంద్ పాల్గొన్నారు.

### వృద్ధ కళాకారులకు అండగా ఉంటాం..

తెలంగాణ ప్రభుత్వం కళలకు, కళాకారులకు పెద్దపీట వేస్తున్నదని, 57 ఏండ్లు పైబడిన వృద్ధ కళాకారులకు ఐడీ కార్డులు, అర్హులైన వారికి పింఛన్లు అందజేస్తామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి డబుల్ బెడ్రూం కాలనీ వద్ద 500గజాల్లో రూ.10లక్షల వ్యయంలో స్వరలహరి కల్చరల్ అకాడమీ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అక్కడే ఏర్పాటు చేసిన కళాకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కల్చరల్ అకాడమీకి ఇప్పటికే రూ.10లక్షలు మంజూరు చేయగా, అదనపు నిర్మాణ పనులకు మరో రూ.10లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కళలను బతికిస్తున్నవారికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్వరలహరి కల్చరల్ అకాడమీ అధ్యక్షుడు బాగన్నగౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్ రాజురాణి, కుమార్, సమద్, రాధికసాగర్, నాగలక్ష్మి పాల్గొన్నారు. అంతకముందు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నియోనేటల్ 108 అంబులెన్స్‌లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువులను ఏదైనా సమస్య వస్తే జిల్లా దవాఖాన నుంచి హైద రాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, నీలోఫర్ లాంటి దవాఖానలకు తీసు కెళ్లడానికి ఈ వాహనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డి ప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్, 108 ఇన్‌చార్జి రవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# కులవృత్తులకు అండగా నిలిచిన నాయకుడు సీఎం కెసిఆర్..

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**మల్దకల్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంలో రైతు భవనం వేదికలో బిసి కులవృత్తుల వారికి రూ. 1లక్ష పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్పలు హాజరయ్యారు. మొదటి విడతగా మల్దకల్ మండల బిసి కుల వృత్తుల వారికి 55 మందికి లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వాలు కూడా ఎలాంటి ఆలోచన చేయలేదు. బడుగు, బలహీన వర్గాల సాదక బాధలు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్ని మతాలు, అన్ని కులాలను గౌరవిస్తూ వారు కూడా ఆర్థికంగా ఎదగాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అని అన్నారు. గత ప్రభుత్వాలు బిసిలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే ఉయోగించుకున్నారని కాని నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ కులాలను గౌరవిస్తూ వారి కుల వృత్తులకు పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు చాపలు, మోటార్ వాహనాలు పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసి చేనేత కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి చేనేత భీమా ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం తరపున అందించడం జరుగుతుంది. కల్లు గీత కార్మికులకు అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది. వారికి పింఛన్లు ఇచ్చామని, గొల్ల కురుమ సోదరులకు ఉచితంగా గొర్రెల పంపిణీ చేయడం జరిగిందని సీఎం కెసిఆర్ పాలనలో స్వర్ణయాగం అన్నారు. సమైక్య పాలనలో విధ్వంసం నేడు వికాసం అని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదట స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మధుసూద్‌రెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌లు, సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, మండల సింగిల్ విండో వైస్ ఛైర్మన్ విష్ణు, స్థానిక సర్పంచ్ యాకోబు, లక్ష్మన్న, నర్సింహులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, మండల కో ఆప్షన్ మెంబర్ హైదర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్‌రాములు, సీతారాంరెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, చక్రంరెడ్డి, అజయ్, రామచంద్రరెడ్డి, తూం కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు, నారాయణ, మధునాయకి, ఆంజనేయులు, పరశురాముడు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



బిసిబంధు రుణాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

# వార్డుల్లో పర్యటించి.. సమస్యలు ఆలకించి..

- 3వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- సత్యనారాయణ స్వామి ఆలయంలో రూ.10లక్షలతో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 27, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీలోని 3వ వార్డులో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదివారం పర్యటించారు. వార్డులోని అన్ని కాలనీల్లో కలియతిరిగారు. డ్రైనేజీలను పరిశీలించారు. ఎక్కడైనా చెత్తచెదారం నిల్వ ఉండకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా, కాలనీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ సిబ్బంది క్రమం తప్పకుండా చెత్త సేకరిస్తున్నారా అని ఆరా తీశారు. పలు చోట్ల కాలనీవాసులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్‌కు సూచించారు. అవసరమున్న చోట సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేయాలని, వెంటనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సత్యనారాయణ స్వామి ఆలయంలో రూ.10లక్షలతో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కమ్యూనిటీ హాల్‌కు కావాల్సిన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



3వ వార్డులో డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న బీజేపీ నాయకులు

### కారెక్కిన బీజేపీ నాయకులు

జడ్చర్ల మున్సిపాలిటీలోని 5వ వార్డు, 19వ వార్డుకు చెందిన బీజేపీ నాయకులు 30మందికి పైగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అదేవిధంగా నల్లకుంటకు చెందిన 50మందికి పైగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లకుంటను గతంలో ఎవరూ పట్టించుకున్న పాపన పోలేదని, బీఆర్ఎస్ హయాంలోనే నల్లకుంటను అభివృద్ధి చేశారని నల్లకుంటను మినీ ట్యాంక్ బండ్‌గా మార్చారని బీఆర్ఎస్ అభివృద్ధికి ఆకర్షితులయ్యే పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లకుంటను బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి చేశామని, గతంలో మురుగునీటికి నిలయంగా నల్లకుంటను అభివృద్ధి చేశామని, కాలనీపేదలకు డబుల్ బెడ్రూం, దళితబంధు పథకాలను కూడా అమలు చేశామని తెలిపారు. నల్లకుంట అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట వార్డు కౌన్సిలర్ దేశవాళి సతీశ్, కమిషనర్ మహ్మద్ షేక్, నాయకులు, వార్డు సభ్యులు ఉన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి..

**ఇటిక్యాల,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జాతీయ రహదారిపై బీచుపల్లి బ్రిడ్జి దగ్గర ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్తురాజ్ (22), ముబారక్ (19) ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. జాతీయ రహదారిపై హైదరాబాద్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం టైర్ పేలగా మరో టైరు మార్చుకోవడానికి ప్రయత్నిస్తుండగా వెనకనుంచి వేగంగా వచ్చిన కారు వారిని ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు కర్ణాటక రాష్ట్ర అస్సాం జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై అశోక్‌బాబు తెలిపారు.



# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి..

## ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

## వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ

## మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ




వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శిస్తున్న ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 27 ప్రభాతవార్త :** ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, సిరాజ్‌తో మర్యాదగా మెలిగి ఎప్పటికప్పుడు వారి సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ నరసింహ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ కె. నరసింహ మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ రికార్డులను, సిబ్బంది విధులను, తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికి ఒకే రకమైన సేవలు అందించాలని ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి న్యాయం చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు మరింత పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. రోజువారి డిడి, ఈపెట్టి కేసుల నమోదు శాతాన్ని పెంచాలని అన్నారు. ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు తరచూ పాల్పడే వారిపై సస్పెక్ట్, రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని, స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలని సూచించారు. ప్రతిరోజు పోలీస్ అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్‌చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్‌ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. గతకొన్ని సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్‌మెంట్‌ను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసులలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఎస్సైకి సూచించారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, డిసిఆర్‌బి డీఎస్పీ రమణరెడ్డి, వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ సైదులు, కె.రాంరెడ్డి సిసి, రాజేశ్వర్‌రెడ్డి ఐటి సెల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల అన్న నిరుద్యోగ యాప్ కరపత్రాలను ఆవిష్కరించిన జడ్పీటీసి ఇంద్రయ్యసాగర్

**మూసాపేట,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం గ్గర ఆదివారం జడ్పీటిసి ఇంద్రసాగర్ ఆధ్వర్యంలో ఆల అన్న నిరుద్యోగ యాప్ కరపత్రాల ఆవిష్కరణను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువత ఆర్థికంగా ఇబ్బంది పడుతూ హైదరాబాద్‌లో ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు కోచింగ్ చెప్పించుకోలేక డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆల అన్న యాప్‌ను తీసుకురావడం జరిగిందని అన్నారు. ఆల అన్న యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే ఈ యాప్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఉద్యోగాల వివరాలు అందులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, మూసాపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహాయాదవ్, మండల సింగిల్ విండో అధ్యక్షుడు బండవెంకటేశ్వర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ ఎండి జమీర్, కొండయ్య, శివరాములు, జానంపేట సర్పంచ్ శ్రీనివాసులు, అచ్చాయిపల్లి సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్‌లు అనిల్‌రెడ్డి, కోట్ల రవి, శరత్‌గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అబ్రహాంకు షాబాద్, శనగపల్లి గ్రామాల ప్రజల మద్దతు

**ఇటిక్యాల,ఆగస్టు 27 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో పది సంవత్సరాలపాటు ఎమ్మెల్యేగా పని చేస్తున్న సిట్టింగ్ అధికార పార్టీ ఎమ్మెల్యే అబ్రహం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న తరుణంలో మరోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ గుర్తించి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు కేటాయించారు. అందులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని షాబాద్, గ్రామ ఎంపిటిసి తిరుపతిరెడ్డి, పరమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శనగపల్లి గ్రామ సర్పంచ్ పావని వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 300ల మందికి పైగా గ్రామాల్లో చెందిన వారు తరలివెళ్లి అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే అబ్రహం క్యాంపు కార్యాలయంలో కలిసి మద్దతు పలికారు. క్యాంపు కార్యాలయంలో కలిసి మద్దతు పలికారు. క్యాంప్ కార్యాలయం పక్కనుండి డప్పు వాయిద్యాలతో ఎమ్మెల్యే అబ్రహాంను క్యాంపు కార్యాలయం వరకు ఉత్సాహంతో తీసుకెళ్లి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు టికెట్ కేటాయించడంతో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## రెండోరోజు కొనసాగిన ప్రత్యేక ఓటరు నమోదు

**ఇటిక్యాల,ఆగస్టు 27 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1,2023 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు కొత్తగా ఓటుహక్కు నమోదు కోసం శని,ఆదివారం రెండు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమం పోలింగ్ కేంద్రాల దగ్గర చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదులో కొత్తగా ఓటుహక్కు కోసం 65 దరఖాస్తులు, తొలగింపు కోసం 11, మార్పుల చేర్పుల కోసం 27 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటి తహసిల్దార్ నందిని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం డిప్యూటి తహసిల్దార్ నందిని, ధర్మవరం, పుటాన్‌దొడ్డి, మునగాల, ఇటిక్యాల గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలోని ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.



## ఎస్టీ సాధన కోసం కలిసి రావాలి

**రాష్ట్ర వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు దేవరాజు**

**వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** ఎస్టీ సాధనకోసం వడ్డెరలు కలిసి రావాలని సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు దేవరాజు అన్నారు. ఆదివారం మండలంలోని వడ్డెవాడ (రాజనగరం) వడ్డెర సంఘం గ్రామ కమిటిలు ఏర్పాటు నిర్వహించినట్లు వనపర్తి టౌన్ వడ్డెర సంఘం అధ్యక్షులు కుంచపు గోపాల్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుపుల స్వామి, ముద్దంగుల శ్రీను, మండల అధ్యక్షులు పల్లపు శివశంకర్, ఉపాధ్యక్షులు ముద్దంగుల రామచందర్, మండల యూత్ అధ్యక్షులు కాశి, రమేష్, అంజి, దస్తగిరి, నాగరాజు, రాములు, కొండన్న, రవి, కృష్ణయ్య, మన్యం పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు..

**- కండువా కప్పి ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 27, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం చేరికల సందడి నెలకొన్నది. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని 12,13,25,26, 32, 33,47 వార్డులకు చెందిన పలువురు సామాజిక కార్యకర్తలు 70మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ ఫయాజ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్‌ముదిరాజ్, నియోజకవర్గ నాయకుడు ఎన్‌పీ వెంకటేశంలు కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అవినీతి పాలనను వ్యతిరేచస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కార్యక ర్తలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిరాజ్‌ఖాద్రి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మన్ యాదవ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్, ఫాహీం, ఫక్రుద్దీన్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# మన్యంకొండలో ఘనంగా తిరుచ్చిసేవ..!

**- అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం**



స్వామివారికి హారతి ఇస్తున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్



అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారు

**దేవరకద్ర,ఆగస్టు 27 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవి భూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో స్వామివారి తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న సిబ్బంది

## ఘనంగా బీఎస్పీ జెండావిష్కరణ..

**కృష్ణ,ఆగస్టు 27 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని గుడెబల్లూరు గ్రామంలో ఆదివారం ఘనంగా బీఎస్పీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గుడెబల్లూరు గ్రామ అధ్యక్షుడు కావలి నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ విచ్చేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుర్పించి జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల త్యాగ ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పథకాల పేర్లతో కాలయాపన చేస్తూ మళ్లీ అధికారంలోకి రావడం కొరకు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు కెసిఆర్ మాయమాటలు నమ్మవద్దని బహుజన గుండె చప్పుడు త్యాగశీలి డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ దోపిడి పాలనను ఎదిరిస్తూ బహుజన రాజ్యంలో విద్య, వైద్యం ప్రతిపేదవాడికి ఎకరం భూమి ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ వంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నారు. కావున అందరం కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలని పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు సూచిం చారు. కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి అర్జున్‌రాజ్, మైనార్టీ జిల్లా కన్వీనర్ ఎండి అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరెందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బందారు చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి కర్కు బసవరాజు, నియోజకవర్గ ఇంఛర్జి పాలెం వెంకటయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కెవి నర్సింహ, నియోజకవర్గ కోశాధికారి కిరణ్‌గౌడ్, మక్తల్ మండల అధ్యక్షుడు పరశురాం, కృష్ణ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి ఎర్రకృష్ణ, సీనియర్ నాయకులు దేవరి కృష్ణయ్య ముదిరాజ్, మండల మైనార్టీ కన్వీనర్ జానీబాబా, గురజాల రవికృష్ణ, మండల సహాయ కార్యదర్శి రాజు, మండల మీడియా కన్వీనర్ జగ్గాలి తిమ్మయ్య, సహాయ కార్యదర్శి కావలి శ్రీనివాస్, కార్యదర్శి, బూతు కమిటి సభ్యులు, ఎరబపు మహేష్, కావలి శ్రీహరి, నరసింహ, గ్రామ యువకులు తాయప్ప, కాశీమోళ్ల జిందప్ప, పట్న నగేష్, మహాదేవ్, శివ, నర్సింహ పాల్గొన్నారు.



బీఎస్పీ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

### సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ

## మహాధర్నా విజయవంతం చేయాలి

**యుఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు జక్క రామస్వామి**

**ఉప్పునుంతల,ఆగస్టు 27 ప్రభాతవార్త :** సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, సమస్యల పరిష్కారానికై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని యూఎస్‌పిసి స్టీరింగ్ కమిటి సభ్యులు జక్క రామస్వామి కోరారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఛలో హైదరాబాద్, ఇందిరాపార్కు దగ్గర జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేపట్టింది. ఈ పర్యటనలో భాగంగా యుఎస్పిసి బాధ్యులు శనివారం నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లా కేంద్రాలకు వెళ్లడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 30వ తేదీతో మొదటి వేతన సవరణ కమిషన్ గడువు ముగిసినందున రెండవ వేతన సవరణ కమిషన్‌ను వెంటనే ఏర్పాటుచేసి, కమిషన్ సిఫార్సులు వచ్చేంతవరకు మధ్యంతర భృతి (ఐఆర్) చెల్లించాలని, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ విధనాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, హెల్త్‌కార్డులు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే అమలు చేయాలి, ప్రతినెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. పాఠశాలలో స్వచ్ఛ కార్మికులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయుల నియామకాలు చేయక ప్రమోషన్లు బదిలీలు చేపట్టని కారణంగా అనేక పాఠశాలలో వేలాదిగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యుఎస్పీసి జిల్లా బాధ్యులు లక్ష్మణ్, యాదగిరిరావు, ప్రభాకర్‌రావు, డిటి నాయక్, శోభన్‌బాబు, మోతిరాం, ఎల్లయ్య, తిరుపతి, నర్సింహులు, లక్ష్మినారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న యుఎస్‌పిసి బాధ్యులు జక్కరామస్వామి

## అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిఎంఆర్**

**మూసాపేట,ఆగస్టు 27 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అప్పుడే అన్ని వర్గాలకు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జిఎంఆర్ తెలిపారు. మూసాపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మూసాపేట మండల అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రజాగర్జన సభ పెద్ద ఎత్తున విజయవంతం అయిందని తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున విచ్చేసి, సభను జయప్రదం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో దళిత, గిరిజనులను ఆదుకున్నది, దళిత, గిరిజనులకు భూములు ఇచ్చింది, ఎస్సీ, ఎస్టీలకు సబ్‌ప్లాన్ తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. తెలంగాణ ఏర్పడి 10 ఏళ్లు కావస్తున్న దళిత, గిరిజనుల బ్రతుకులు మారలేదన్నారు. ఈ పరిస్థితి గమనించి దళిత, గిరిజనులకు అండగా ఉండేందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున దళిత, గిరిజనులకు అండగా ఉండేందుకు వారికి భరోసా కల్పించేందుకు దళిత గిరిజన డిక్లరేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ డిక్లరేషన్‌లో 12 కీలక అంశాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంబేద్కర్ అభయహస్తం కింద ఆర్థికంగా వెనుకబడ్డ దళిత గిరిజన కుటుంబాలకు 12 లక్షలు ఇస్తుందని, ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతానికి రిజర్వేషన్లు పెంచుతామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, గుడిబండ రాజశేఖర్‌రెడ్డి, మూసాపేట గ్రామ ఉపసర్పంచ్ తాజొద్దిన్, శ్రీనివాసులు, నిరంజన్, బోయరవి, సుధాకర్, ఖలీల్, బెల్లం రాజు, అసిఫ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంఆర్

### అమ్మపల్లి గ్రామంలో

## ఇంటి నిర్మాణానికి భూమిపూజ

**బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి**

**మాగనూరు,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో పుండికూర నర్సమ్మ, శివప్పలకు చెందిన ఇంటి నిర్మణానికి ఆదివారం మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చామని తక్షణ సహాయం కింద రూ. 5 వేలు నగదు, రెండునెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బాధిత కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. నూతన ఇంటి నిర్మాణం 30 రోజుల్లో పూర్తవుతుందని అన్నారు. ఇంటికి కావాలసిన సామాగ్రికి రూ. 75 వేలు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కృష్ణ, గ్రామపెద్దలు వెంకటప్ప, బ్యాగరి ఆనంద్, బలగారి శ్రీను, పెద్దతిమ్మన్న పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

## నేడు కౌకుంట్లలో శివుడికి జలాభిషేకం..

**దేవరకద్ర,ఆగస్టు 27 ప్రభాతవార్త:** కౌకుంట్ల శివాలయంలో సోమవారం శివుడికి జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గత నెల రోజులుగా వర్షాలు కురవనందుకు వరుణుడి కరుణకోసం శివాలయంలో గ్రామస్థులు శివుడికి ఈ జలాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కావున ఈ కార్యక్రమానికి గ్రామస్థులు అధికసంఖ్యలో హాజరుకావాలని నిర్వహకులు, గ్రామపెద్దలు కోరారు.

## 9వ రోజుకు చేరిన గడప గడపకు కార్యక్రమం

**గొంగళ్ల రంజిత్‌కుమార్**

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** పట్టణంలోని 9వ రోజు రెవెన్యూ కాలనీలో గడప గడపకు గొంగళ్ల రంజిత్ పలకరింపు ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ఆదివారం ఉదయం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.



## శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి వితరణ

**మల్దకల్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి మండల కేంద్రానికి చెందిన నీలి చంద్రకళ వెంకటేష్ దంపతులు 450 గ్రాముల వెండి స్వామివారికి బహూకరించారు. దేవాలంలోని విగ్రహాల వెండి తొడుగులకు గాను వెండిని సేకరిస్తున్న సందర్భంగా ఆదివారం దేవాలయంలో పట్వారి అరవిందరావు, అర్చకులు మధుసూదానాచారిలకు వెండిని అందజేయగా స్వామి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించి దాతలకు తీర్థ ప్రసాదాలు, స్వామి శేషవస్త్రంతో ఘనంగా సన్మానించారు.



## కాంగ్రెస్‌లో చేరిన పార్చర్ల గ్రామ నాయకులు

**పార్టీలోకి ఆహ్వానించిన తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ**

**ధరూర్, ఆగస్టు 27 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో జడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని పార్చర్ల గ్రామానికి చెందిన బిఆంఎస్, బిజెపిపార్టీ నాయకులు రాముడు, కృష్ణమూర్తి, సత్యనా రాయణ, వెంకటస్వా మిగౌడ్, అమరవాయి కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పాతపాలెం ఆనంద్‌గౌడ్, గౌస్, దర్శల్లి, రాముడు ఎద్దుల ఆంజనేయులు, సతీష్, నందిన్నె ఎంపిటిసి ఆంజనేయులు, తిమ్మప్ప, గుడిసె పెద్ద సవారన్న, సత్యన్న, భీమన్న, బసవరాజు ఉన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి..

**ఉండవెల్లి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కంచుపాడు గ్రామంలో ఆదివారం నుంచి 18 సంవత్సరాల వయసు నిండినవారు ఓటరు నమోదు చేసుకోవచ్చుని, పేరు మార్చుకోవాలనుకున్న కూడా మార్చుకోవచ్చని, గ్రామానికి బిఎల్ఓగా వచ్చిన ఆఫీసర్ జ్యోతిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు నింపి ఇవ్వచ్చని తెలిపారు. ఓటరు లిస్టులో పేరు నమోదుకు 17 సంవత్సరాల వయస్సు వారు కూడా నమోదు చేసుకోవచ్చని ఇప్పుడు కాకున్నా మరి ఇతర ఎన్నికలకు ఉపయోగపడతాయని కావున నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 17 సంవత్సరాలు నిండిన గ్రామంలోని యువకులు తప్పనిసరిగా ఓటరు లిస్టులో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. బిఎల్ఓ జ్యోతిక, సర్పంచ్ శేషన్‌గౌడ్, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన ఇందువాసి గ్రామ నాయకులు..

**పార్టీలోకి ఆహ్వానించిన తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ**

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** పట్టణంలోని జడ్పీ చైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని ఇందువాసి గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు జడ్పీ చైర్‌పర్సన్ సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గట్టు కృష్ణ మూర్తి, సత్యనారాయణ, వెంకటస్వామిగౌడ్, అమరవాయి కృష్ణారెడ్డి, గౌస్, రమేష్, వసంత్, నరసింహులు, గుండన్న, హన్మంతు, బల్గెర బజారి, ఏసురాజు, లక్ష్మణ తదితరులు ఉన్నారు.



## మండల సాధన కోసం పూర్వ విద్యార్థుల సంఘీభావం



**కోయిల్‌కొండ,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండలంలోని గార్లపాడు గ్రామాన్ని రెండవ మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి నేతలు గత రెండు వందల రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు గార్లపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1992, 1993 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు సంఘీభావం ప్రకటించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జెఏసి కో కన్వీనర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సొంత గ్రామంపై మమకారంతో రిలే నిరాహార దీక్షలకు చేరుకుని మద్దతు ప్రకటించడం అభినందనీయమని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు గార్లపాడు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 1992,93 పదవ తరగతికి చెందిన పూర్వపు విద్యార్థులు విఠలాచారి, రాధాకృష్ణ,శ్రీశైలం,మాల్యానాయక్ సత్యారెడ్డి,కృష్ణయ్య, శేఖర్‌చారి, సత్యానారాయణగౌడ్, వెంకటేష్, ఫరీద్ బాయ్, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, బాలయ్య, మహేశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్. కృష్ణ, సత్యేందర్‌జీ పాల్గొన్నారు.

## నాసిరకం సిసి రోడ్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు..

**చిన్నచింతకుంట,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నాసిరకంగా సిసి రోడ్లు వేసి ఒకటిన్నర సంవత్సరానికి సిసి రోడ్లు డ్యామేజ్ కావడంతో సిసి రోడ్లపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ ఎంపిటిసి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ కార్యాలయం నుంచి సంతబజారు వరకు అదేవిధంగా విక్టర పాఠశాల రోడ్డు నుండి ఎస్సీవాడ నుంచి తదితర కాలనీలో వేసిన సిసి రోడ్లు నాణ్యత లోపం కారణంగా డ్యామేజ్‌కు గురయ్యాయని ఆయన తెలిపారు. ఈ నాసిరకం రోడ్లపై గతంలో వైస్ ఎంపిపి సుమతి రమేష్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు అప్పుడు స్పందించి నాసిరకంగా సిసి రోడ్లను పరిశీలించి అధికారులు 16 లక్షలు తగ్గించడం జరిగిందని ఆయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు 16 లక్షల బిల్లును కూడా చేసుకోవడం జరిగిందని ఆరోపించారు. గ్రామాల్లో సిసి రోడ్డు వేసిన 10 సంవత్సరాల వరకు సిసి రోడ్లు డ్యామేజ్ కాకుండా నాణ్యతతో వేయాలి కాని అలా కాకుండా నాసిరకంగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. నాసిరకంగా సిసి రోడ్లు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

## మిని అంగన్‌వాడిలను అంగన్‌వాడీలుగా మార్చిన సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం..



**కల్వకుర్తి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మిని అంగన్‌వాడి కేంద్రాలను అంగన్‌వాడి కేంద్రాలుగా గుర్తించిన సీఎం కెసిఆర్ చిత్రపటానికి కల్వకుర్తి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో క్షీరాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మిని అంగన్‌వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు బి.జ్యోతి ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ ఛైర్మన్ సింగం విజయ్‌గౌడ్, మిని అంగన్‌వాడి టీచర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి పెద్ద ఎత్తున క్షీరాభిషేకం చేపట్టి ఆనందం పంచుకున్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ సత్యం మాట్లాడుతూ సీఎంకెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేసి చిన్నారులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర మిని అంగన్‌వాడి టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వంకుట్ల కవితకు, గుర్తించిన సీఎం కెసిఆర్‌కు మిని అంగన్‌వాడి టీచర్ల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలో 216 మిని అంగన్‌వాడి కేంద్రాలుగా గుర్తించంతో అదనంగా 216 ఆయా పోస్టులు భర్తీ కానున్నాయని జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సరోజ, ప్రమీల, భాగ్య, మిని అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మైనార్టీ నాయకుని జన్మదిన వేడుకలు..

**భూత్పూర్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీలోని అమిస్తాపూర్ బిఆర్ఎస్ 8వ వార్డు మైనార్టీ అధ్యక్షుడు ఖాదిర్ జన్మదిన వేడు కలు ఆదివారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ మూస సాయిలు, కౌన్సిలర్ రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు అజీజ్, జాకీర్, పార్టీ అమిస్తాపూర్ అధ్యక్షులు మూస బాలస్వామి, వార్డు అధ్యక్షుడు ఆగిరి వెంకటేష్, శివరాజ్, ఆర్తి నారాయణ, ఆగిరి సత్యం, సురేష్, బాలరాజు, పవన్‌కుమార్, శ్రీశైలం, బండారి శ్రీనివాసులు,నవీన్, సలీమ్‌బాబా, రహీమ్ పాల్గొన్నారు.

## సీఐటీయూలోకి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ..



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 27, ప్రభాతవార్త :** సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లెగోపాల్ సమక్షంలో ఏఐటీయూసీ జిల్లా కృష్ణ సీఐటీయూలో చేరారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్,నల్లవెల్లి కురుమూర్తి , జిల్లా సహాయకార్యదర్శి సత్తయ్య ఆధ్వర్యంలో కృష్ణతోపాటు ఏఐటీయూసీలో పని చేసిన బాబు, నాగరాజు, హరీశ్,మల్లేశ్,మహేశ్,మురళి తదితరులు సీఐటీ యూలో ఏరారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడు తూ సీఐటీయూ దేశవ్యాప్తంగా బలోపేత మైన కార్మిక ఉద్యమాన్ని నిర్మిస్తుందని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదని, దానికి ఆకర్షితులై ఏఐటీయూసీ నాయకులు సీఐటీయూలో చేరడానికి స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రజా వ్యతిరేఖ విధానాలపై జిల్లాలో బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

## అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థికసాయం..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామానికి చెందిన మంచాల లక్ష్మయ్య(55) అనార్యోగంతో మృతిచెందారు. విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి తెలుపడంతో బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, రూ.5వేల ఆర్థికసాయాన్ని ప్రకటించారు. ఈమేరకు అభిమన్యురెడ్డి యువసేన సభ్యులు ఆదివారం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, కో ఆప్షన్ అజీమొద్దీన్, వార్డు మెంబర్ మంచాల జ్యోతి, బోయరాజు,మల్లేశ్,వెంకటేశ్, అజీమ్,బోయరాజు, నత్తి నర్సింహులు, శంకర్, సత్తి, ఆంజనేయులు, సురేశ్, మల్లేశ్,చెన్నయ్య, వెంకటయ్య, లింగం పాల్గొన్నారు.

## హెల్త్ కార్డులు ఇవ్వాలి..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** నేడు తెలంగాణ సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జెఏసి కమిటి నాగర్‌కర్నూల్ జిల్లాలో రాష్ట్ర జెఏసి ఉపాధ్యక్షులు గంగుల కృష్ణారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా జెఏసి అధ్యక్షులు శ్రీనివాసులు, నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా పదిర రమేష్‌రెడ్డి,ప్రధానకార్యదర్శిగా రాజవర్ధన్‌రెడ్డి,కోశాధికారిగా మురళిచారి, వర్కింగ్ ప్రెసి డెంట్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు కవిత,నాజ్యానాయక్,సుధాకర్,లక్ష్మణ్‌గౌడ్,శ్యామ్‌గౌడ్,మీడియా సమన్వయకర్త పాషా, సంయుక్త కార్యదర్శులు సందీప్, ఉపేందర్‌రెడ్డి, శివలింగం, అశోక్, ముఖ్య సలహాదారులు శ్రీను, జైపాల్ నాయక్, రాఘవేందర్, కళ్యాణి, స్వామి, కార్యవర్గ సభ్యులు శోభ, విజయ శ్రీనివాస్,కుమార్,కురుమయ్య,తిరుపతి,ఆంజనేయులు,ప్రకాష్,అంజి,తిమోతి,రామస్వామి, పెంటయ్య అధ్యక్షులు మధిర, రమేష్‌రెడ్డిలు మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం స్పందించి మా ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని లేదా ఉద్యోగ భద్రత కల్పించాలని లేదా సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉద్యోగంలో మరణించిన ఉద్యోగికి ఎక్స్‌గ్రేషియా 20 లక్షలు చెల్లించాలని ప్రమాదభీమా సౌకర్యం, కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మాదిగ జాగృతి అధ్యక్షుడిగా రామచంద్ర మహరాజ్..

**చిన్నంబావి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండల మాదిగ జాగృతి సంఘం సమావేశం ఆదివారం చిన్నంబావి మండల కేంద్రంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆది వెంకట్ మహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మాదిగ జాగృతి సంఘం కరపత్రం విడుదల చేశారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడిగా రామచంద్రం నూతన మండల అధ్యక్షుడిగా రామచంద్ర మహరాజును ఎన్నుకోవడం జరిగింది. నాపై నమ్మకముంచి బాధ్యతలను అప్పగించిన జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన కమిటి ఎన్నిక జరిగింది. చిన్నంబావి మండల కో కన్వీనర్ శివశంకర్ మహరాజ్‌ను సభ్యులుగా శ్రీమంతుడు మహరాజ్‌ను, స్వామి మహరాజ్, నరసింహ మహరాజ్‌లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో గణేష్ మహరాజ్ పాల్గొన్నారు.

## సేవలకు సత్కారం

**కల్వకుర్తి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ కల్వకుర్తి ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారు. లయన్స్ క్లబ్ ద్వారా చేపడుతున్న సేవలను గుర్తించిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ కల్మిచర్ల రమేష్‌ను మదర్ థెరిసా లైఫ్ టైమ్ అచీవ్ అవార్డుతో సత్కరించారు.దైవజ్ఞశర్మ అవార్డును అందించారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవింద్రభారతిలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని ఆహ్వానించి అవార్డులు అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు డా. సరోజనమ్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. రమేష్ అవార్డు అవడం పట్ల క్లబ్ కార్యదర్శి శ్రీధర్ తర్నికల్ శ్రీనివాస్, బాదం రఘు, హర్షవర్ధన్ ఉన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ ఒకవేళ అధికారంలోకి వస్తే కారు చీకట్లు కమ్ముకుంటాయి

- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి
- రెండోరోజు పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి
- మర్రి జనార్ధన్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే
- పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ రఘునందన్‌రెడ్డి,
- బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** 2012లో రాజకీయాలకు వచ్చి 2014,2018లో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంకా చేయవలసిన పనులను తెలుసుకోవాలని పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్ర చేపట్టామన్నారు. ఆదివారం తెల్కపల్లి మండలంలోని లక్నారం, గోలగుండం, జంగమోనిపల్లి, బొప్పల్లి, ఆలేరు గ్రామాల్లో 15 కి.మీ. పాదయాత్ర చేశారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు బోనాలతో, పీర్లతో, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. పాదయాత్ర చేస్తే దారిలో రైతులు, కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన ఆయా గ్రామాలకు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వివరించారు. గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం 9 ఏళ్లలో జరిగిందని అన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ 24 గంటల కరెంటు, రైతుభీమా, సరైన సమయంలో ఎరువులు, సాగునీరు అందజేసునతన్న సీఎం కెసిఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరు అండగా ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారినవని అన్నారు. తను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రామాల్లో పెద్ద ఎత్తున సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని అన్నారు. ఒకప్పుడు రోడ్లు లేక బజార్లలో వరినాట్లు వేసి నిరసన తెలిపేవారని ఈరోజు గ్రామాల్లో ఎక్కడ చూసినా రోడ్లు వేయడం జరిగిందని అన్నారు. పాదయాత్ర చేస్తూ పచ్చని పంట పొలాల మధ్యలో నడుస్తుంటే సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే మళ్లీ మనకు కష్టాలు వస్తాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో 30మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు ఉన్నారని ఎద్దేవా చేశారు. అదే బిఆర్ఎస్‌పార్టీలో అయితే ఒకే ఒక్కడు సీఎం కెసిఆర్ అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ఎంజెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 15 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని అన్ని మౌలిక సదుపాయాలతో కొత్త భవనాలు నిర్మించామని అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్, మర్రన్న క్యాంటిన్ వంటి ఎన్నోసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయాలి..

### సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాజు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు

**వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 27 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను విరమింపజేస్తూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరికాదని, వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాజు డిమాండ్ చేశారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా ముఖ్య కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 34 రోజులు సమ్మె నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను ప్రభుత్వ విరమింపజేస్తూ, న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నెల రోజులు గడుస్తున్నా, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 53 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు. పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ 19 వేలు వేతనంగా చెల్లించాలని ఆ లోపు జిఓ నంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ. 15600 పెంపు, ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్ డ్రైవర్స్ కారోబార్ బిల్ కలెక్టర్లకు రూ. 19,500 నిర్వహించాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్‌ను సహ కార్యదర్శి నియమించాలని జిఓ 51ని సవరించాలని వెల్లడించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సహాయ కార్యదర్శులు సూర్యవంశం రాము, గోపాలకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మధు, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటయ్య, బాలకృష్ణచారి, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పుష్ప, నాగమ్మ, రాములమ్మ, లక్ష్మయ్య, శివరాజు, దాసు, చంద్రశేఖర్, రామచంద్రయ్య, హనుమంతు, భగవతు, శ్రీను వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో ఇష్టారీతిలో పోస్టులు చేస్తే చర్యలు..

### - మహబూబ్‌నగర్ ఎస్పీ కే నరసింహ



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 27, ప్రభాతవార్త :** సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారంగా పోస్టులు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆధునిక సాంకేతిక అరచేతిలోకి వచ్చిన తర్వాత ప్రపంచమంతా కుగ్రామంగా మారింది. ఇదే సమయంలో సోషల్ మీడియా ప్రభావం జనాలనై ఎక్కువగా ఉన్నది. సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల తీవ్రత రీచ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు హెచ్చరించింది. దీనివల్ల వచ్చే పర్యావసనాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్త, అప్రమత్తంతో వ్యవహరించాలని సూచించారు. కావునా జిల్లా ప్రజలకు హెచ్చరిందం ఏమనగా సామాజిక మాధ్యమాలను ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపులను సక్రమంగా వాడుకోవాలన్నారు. అలాకాకుండా ఒక వ్యక్తికిగాని, సామాజిక వర్గానికి గాని, పార్టీల స్వేచ్ఛా భద్రతకు, గౌరవానికి భంగం కలిగే విధంగా రెచ్చగొట్టే కోపోద్రేకంగా ఉండేలా ఎవరైనా పోస్టులు చేస్తే శాంతిభద్రతలకు కూడా భంగం కలుగుతుందన్నారు. కావునా సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. గ్రూప్ అడ్మిన్ తక్షణమే అట్టి పోస్టులను తొలగించాలని, లేనియెడల గ్రూప్ అడ్మిన్, పోస్ట్ చేసినవారిపై ఇన్‌ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ యాక్ట్ -2008 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కాంగ్రెస్ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నాం..

### దళితదండు రాష్ట్ర అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు

**కొల్లాపూర్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల సభలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ తీసుకున్న డిక్లరేషన్ దళితుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా ఉందని తెలంగాణ దళితదండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బచ్చలకూర బాలరాజ్ అన్నారు. ఆదివారం కొల్లాపూర్ మండల కేంద్రంలో ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ 18 శాతం రిజర్వేషన్ పెంచడం, ఎబిసిడి వర్గీకరణ చేయడం, అంబేద్కర్ అభయహస్తం, ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్లకు, ఎస్సీ ఎస్టీలకు 6 లక్షలు ఆర్థిక సాయం చేయడం లాంటి పథకాలు హర్షించదగ్గ పథకాలని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల నుంచి అక్రమంగా గుంజుకున్న భూముల్ని తిరిగి ఇస్తామని, భూసేకరణలో అసైన్‌మెంట్ భూములకు నష్టపరిహారం అందించే పథకం, విద్యాజ్యోతి పథకం ద్వారా ఎస్టీ విద్యార్థులకు పదోతరగతి పాసైన వారికి 10 వేలు, ఇంటర్ పాస్ అయితే 15 వేలు డిగ్రీ పాసైన వారికి 25 వేలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు లక్ష రూపాయలు అందజేసే పథకం ఎస్సీ, ఎస్టీల జీవితాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎస్టీలకు 18 శాతం రిజర్వేషన్ 12 శాతం ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్ వర్తింపజేయడం శుభపరిణామం అని మాల మాదిగ ఇతర కులాలకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం, ఎస్సీ, ఎస్టీలపై 12 అంశాలపై నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల సభలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రకటించిన అంశాలను స్వాగతిస్తున్నామన్నారు.

## బోనమెత్తిన కావేరమ్మపేట

- బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 27, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీలోని 9వ వార్డు కావేరమ్మపేటలో ఉన్న బంగారు మైసమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాలో పండుగలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహకరిస్తామని తెలిపారు. జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, కౌన్సిలర్లు చైతన్యచౌహాన్, బుక్కా మహేశ్, జ్యోతికృష్ణారెడ్డి, ముడా డైరెక్టర్ శ్రీకాంత్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాలాదిరామ్మోహన్, బీఆర్ఎస్ నాయకులు పర్వత్‌రెడ్డి, నాగిరెడ్డి, శ్యాంకుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా మైసమ్మ బోనాలఉత్సవాల్లో టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ నాయకురాలు బాలాత్రిపురసుందరి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. బీజేపీనాయకులు జి రమేశ్‌చ నరేష్.రవి,హరిబాబు,వెంకట్,జగదీశ్ పాల్గొన్నారు.



బోనంతో బైలెల్లిన బాలాత్రిపురసుందరి



అమ్మవారిని ప్రార్థిస్తున్న అనిరుధ్‌రెడ్డి

## ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



**ఉప్పునుంతల,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో శనివారం సాయంత్రం యాదవ సోదరులు పెద్దమ్మతల్లి బోనాలు ఘనంగా జరుపుకున్నారు.గ్రామం నుంచి హైస్కూల్ సమీపంలో ఉన్న పెద్దమ్మగుడి వరకు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి పెద్దతల్లికి నైవేద్యాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరుపుకునే గ్రామ దేవతల ఉత్సవాల్లో భాగంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు యాదవ్ సోదరులు పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల యాదవ్ సంఘం అధ్యక్షులు గున్నమోని బాలునారాయణ యాదవ్, బుగ్గయ్య యాదవ్, జంగయ్య, దొంక వెంకటయ్య, మాజీ ఎంపిపిసి దొంక మల్లమ్మ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ల మహేష్ యాదవ్, మహిళలు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు

**అలంపూర్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామ మాజీ ఎంపిటిసి కీ॥శే॥ నాయకి గోపాల్ కుమారుడు సురేష్‌బాబు నూతన గృహ ప్రవేశానికి హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొని వారు ఏర్పాటు చేసిన విందును స్వీకరించారు. రాజోలి సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, గోపాల్, జక్కిరెడ్డిపల్లె సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, జయరాముడు, ఈశ్వరన్న, భీముడు, మనోహర్,శివుడు,బడేసాబ్, కృష్ణ పాల్గొన్నారు.

## పుట్టుపంచె మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్, ఎంపిపి



**భూత్పూర్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** పట్టణ కేంద్రానికి చెందిన పాలకేంద్రం యజమాని లక్ష్మణ్ కుమారుడి పుట్టుపంచె మహోత్సవ కార్యక్రమం ఆదివారం స్థానిక కెఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, మండల పరిషత్ ఛైర్మన్ కదిరె శేఖర్‌రెడ్డి, ముడా డైరెక్టర్ మూస సాయిలుతో పాటు బిఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, బోరింగ్ నర్సింహులు, మేకల సత్యనారాయణ, బాలకోటి, రాముఠాథోడ్, అంజి నాయక్, తారునాయక్, గోపాల్‌నాయక్, ప్రతాప్‌రెడ్డి, సిగరం బాలస్వామి పాల్గొన్నారు.

## సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.విఎ అబ్రహం

**అలంపూర్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** రాజోలి మండల కేంద్రంలో ఆర్‌డిఎస్ కాలనీలో బోటి సుందర్‌రాజు శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.విఎ అబ్రహం వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వెళ్లి వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామ సర్పంచ్ బీసన్న, బీసన్న అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న వారి ఇంటికివెళ్లి సానుభూతి తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన..



**చిన్నచింతకుంట,ఆగస్టు 27 ప్రభాతవార్త :** ఎన్నికలు షెడ్యూలు రాకముందే పోలింగ్ కేంద్రాల స్థితిగతులను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నటరాజన్ పరిశీలించారు. ఆదివారం మండలంలోని చిన్న చింతకుంట, ఉంద్యాల, బండర్‌పల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలు ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలోని సౌకర్యాలపై తహసిల్దార్ కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన వారిని ఫారం 6 లో ఓటరుగా నమోదు చేయాలని అదేవిధంగా ఓటరు జాబితాలో తప్పులు దొర్లినట్లయితే ఫారం 8లో నమోదు చేసుకోవాలని బిఎల్‌ఓలకు సూచించారు. ఆయన వెంట ఆర్ఐ తిరుపతయ్య ఉన్నారు.

## అనారోగ్యంతో మరణించిన సర్పంచ్ బీసన్న

**అలంపూర్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామ సర్పంచ్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే,ఏఐసిసి కార్యదర్శి డా.ఎస్ఎ సంపత్‌కుమార్ ఆయనతో పాటు పిసిసి జనరల్ సెక్రెటరీ కొంకల నాగేశ్వర్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ఎనుముల నాగరాజు,గద్వాలజిల్లా మహిళా అధ్యక్షురాలు దండమురి నాగశిరోమణి, వడ్డేపల్లి మండల అధ్యక్షులు బంగారు రామకృష్ణారెడ్డి, యోగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యప్రసాద్‌రెడ్డి, సూర్యప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి



**లింగాల,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన మాంద్రగుత్తి భాగ్యమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రశాంత్, ఆంజనేయులు, మల్లేష్, అశోక్‌రెడ్డి, కిట్టు, హరీష్ పాల్గొన్నారు.

